వైఎస్సార్ చిరస్మరణీయుడు


డొంకేశ్వర్‌లో..


పీసీసీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ..


కమ్మర్‌పల్లిలో ..


ఆలూర్‌లో..


సాలంపాడ్ క్యాంప్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్‌ఆర్ అభిమానులు, కాంగ్రెస్ నేతలు

సాక్షి నెట్‌వర్క్ : తెలుగు ప్రజల గుండెల్లో శాశ్వత స్థానాన్ని పొందిన నేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్సార్ అభిమానులు, కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఆయన చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నటికీ మరువలేనివని, వారు లేరన్న విషయం ఇప్పటికీ తెలుగు ప్రజలు నమ్మలేక పోతున్నారని అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలు వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రైతులకు ఉచిత కరెంటు, పేదవారికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత వైద్యం , పావలా వడ్డీకి మహిళలకు డ్వాక్రా రుణాలు, రెండు రూపాయలకే కిలో బియ్యం, పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, తదితర పథకాల ద్వారా పేదల గుండెల్లో వైఎస్సార్ దేవుడయ్యారని గుర్తు చేశారు. తెలుగు నేల ఉన్నంత వరకు వైఎస్సార్ అందరికీ గుర్తు ఉంటారని వ్యాఖ్యానించారు. కేకులు కట్ చేసి పంచిపెట్టారు.


మెండోరా మండల కేంద్రంలో..


వేల్పూర్ మండల కేంద్రంలో ..


బోధన్ పట్టణంలోని బీఎస్‌ఆర్ నగర్ కాలనీలో.. వైఎస్సార్ అభిమానులు


వర్నిలో ..


మోస్రాలో..


వైఎస్సార్‌పై రూపొందించిన పుస్తకాన్ని ఆర్మూర్ పట్టణ గ్రంథాలయానికి అందజేస్తున్న సామాజిక సేవకుడు పట్వారి తులసి


నందిపేటలో ..


రుద్రూర్‌లో..


ముప్కాల్ మండలం రెంజర్లలో..

క్లుప్తంగా

గ్రూపు రాజకీయాలు చేయొద్దు

వర్ని: కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రూపు రాజకీయాలకు పాల్పడవద్దని, అందరూ కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని వర్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ బాబా సూచించారు. సోమవారం వర్ని మండల కేంద్రంలో మాట్లాడారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత కొందరు నేతలు విమర్శలు చేయడం తగదని, పార్టీలో చేరిన తర్వాత అందరూ కలిసికట్టుగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వర్ని సొసైటీ మాజీ అధ్యక్షుడు నేమాని వీర్రాజు, నాయకులు ప్రశాంత్, కృష్ణా రెడ్డి, బారీ, గోవర్ధన్, కిషన్, దామినేని నాగేశ్వరరావు, సాయిలు పాల్గొన్నారు .

ఉన్నతస్థాయికి ఎదగాలి

ఆర్మూర్‌టౌన్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయి ఎదగాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య అన్నారు. ఆర్మూర్ పట్టణంలో జమాతే ఇస్లామి హింద్ ఆర్మూర్ శాఖ ఆధ్వర్యంలో 400 మంది పేద మైనార్టీ విద్యార్థులకు నోటు పుస్తకాలు, బ్యాగులను చైర్‌పర్సన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ లావణ్య మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అలాగే యాకూబ్ సరోష్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్ టాపర్‌లకు నగదు బహుమతితో పాటు మెమోంటోలు అందించారు. జమాతే ఇస్లామి హింద్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బేగ్ జాహెద్, సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలకు నోటీసులు

ఆర్మూర్‌టౌన్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పట్టణంలో నిర్మించిన భవనాలకు మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. సోమవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆర్‌ఐ అశోక్‌సింగ్, ఎస్సై గంగాధర్, టీపీవో హరీష్, టీపీఎస్ ప్రవీణ్‌లు ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో పలు భవనాలను తనిఖీ చేశారు. తనిఖీ చేసి నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు.

సామగ్రి పంపిణీ

మోర్తాడ్: సుంకెట్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు పెద్ది సంతోష్‌కుమార్, వ్యాపారి పప్పుల సంతోష్‌లు కలిపి రూ.50 వేల విలువైన సామగ్రిని సోమవారం అందించారు. షూస్, టై, బెల్టు, ఎఫ్‌ఏ బుక్స్ ఇతరత్రా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా ఎలాంటి లోటు ఉండకూడదనే ఉద్దేశంతో సామగ్రిని కొనుగోలు చేసి పంపిణీ చేసినట్లు వెల్లడించారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు..

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో డీజే శాంతి ఆధ్వర్యంలో హిందీ విద్వాన్, భూషణ్ పరీక్షలను నిర్వహించారు. ఉత్తీర్ణులైన విద్యార్థినులకు కళాశాల ఆవరణలో సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ దేవారం, పీడీ గంగాధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పోలీసు కళాజాత

మోర్తాడ్: వివిధ అంశాలపై మోర్తాడ్ కస్తూర్బా పాఠశాల ఆవరణలో విద్యార్థులకు పోలీసుల కళాబృందం పాటలు, నృత్యాలతో అవగాహన కల్పించారు. పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశాలతో గంజాయి, మత్తు పదార్థాలు, రోడ్డు భద్రత, షీటీం, మూఢనమ్మకాలు, అత్యవసర వేళల్లో 100 డయల్‌ను ఉపయోగించడం, ఆన్‌లైన్ మోసాలు, సీసీ కెమెరాల నిర్వహణ వాటి ఆవశ్యకత, నకిలీ ఏజెంట్లు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్సై శ్రీనివాసులు, పాఠశాల ప్రత్యేకాధికారి స్వప్న పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు



వేల్పూర్/బాల్కొండ: బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మానాల మోహన్ రెడ్డి, ఈరవత్రి అనిల్, సుంకెట అన్వేష్‌రెడ్డికి రాష్ట్ర స్థాయి పదవులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం వేల్పూర్, బాల్కొండ మండల కేంద్రాల్లో కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. బాల్కొండ కాంగ్రెస్ నేతలు వెంకటేశ్, ముత్యంరెడ్డి, కొత్తింటి ముత్యంరెడ్డి, వేల్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, గ్రామ అధ్యక్షుడు మల్లేష్, దామోదర్‌గౌడ్, రేవంత్‌రెడ్డి, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

రెంజల్(బోధన్): మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని ఎంపీడీవో శ్రీనివాస్ సూచించారు. మండలంలోని రెంజల్, దూపల్లి, వీరన్నగుట్ట, దండిగుట్ట గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను సోమవారం సందర్శించారు. మధ్యాహ్న భోజనంతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. ఎంపీవో గౌస్ ఉన్నారు.

'డాక్యుమెంట్ రైటర్లపై తప్పుడు ఆరోపణలు సరికాదు'


బోధన్ ఆర్డీవో రాజేశ్వర్‌కు వినతిపత్రం అందజేస్తున్న డాక్యుమెంట్ రైటర్లు

బోధన్/బోధన్‌రూరల్/బోధన్‌టౌన్: బోధన్ డివిజన్ పరిధిలో క్రయ, విక్రయాల దస్తావేజుల తయారీలో 40 ఏళ్లుగా పారదర్శకంగా సేవలు అందిస్తున్న తమపై రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ అసోసియేషన్ పేరిట తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని బోధన్ డాక్యుమెంట్ రైటర్ల సంఘం ప్రతినిధులు హరికాంత్ చారి, నాగేశ్వర్ రావు, అబ్దుల్ హమీద్‌లు అన్నారు. సోమవారం బోధన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం భవన్‌లో బోధన్ డాక్యుమెంట్ రైటర్లు సమావేశం నిర్వహించి మాట్లాడారు. డాక్యుమెంట్ రైటర్లు క్రయ, విక్రయదారుల నుంచి అధికంగా చార్జీలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలను ఖండించారు. కొంత కాలం నుంచి ఏజెంట్స్ అసోసియేషన్ పేరిట డాక్యుమెంట్‌కు ఇంత అని తమకు డబ్బులు ఇవ్వాలని వారే డిమాండ్ చేస్తున్నారని తాము ఇవ్వలేము అని చెప్పడంతో ఈ విధంగా మాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం ధరణి వెబ్‌సైట్ తీసుకొచ్చి వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్‌లను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి తొలగించడంతో డాక్యుమెంట్ల తయారీ తగ్గిపోయి తాము ఇబ్బందులు పడుతున్నామన్నారు. దస్తావేజులు, నిబంధనలపై కనీస అవగహన లేకుండా కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ప్రజలను మోసాలకు గురిచేస్తున్నారని, అలాంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఆర్డీవో కార్యాలయంలో రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ అసోసియేషన్ పేరిట తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డాక్యుమెంట్ రైటర్లు, ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్‌కు వినతిపత్రం అందచేశారు. డాక్యుమెంట్ రైటర్లు పూర్ణ చంద్ర రావు, మురళి, సాయి, సందీప్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

రాఘవులుకు నివాళులు


నివాళులర్పిస్తున్న నాయకులు

బోధన్: నిజాంషుగర్స్ రక్షణ కమిటీ కన్వీనర్, విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయుడు, అమరుడు ఉప్పనూతల రాఘవులుకు వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, ఎన్డీఎస్ఎల్ కార్మిక సంఘాల ప్రతినిధులు, జర్నలిస్టులు ఘనంగా నివాళులర్పించారు. రాఘవులు 5వ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం పట్టణ కేంద్రంలోని పీఆర్‌టీయూ భవనంలో రాఘవులు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం రాఘవులు తన తుది శ్వాస వరకు పోరాటం చేశారన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితో ఫ్యాక్టరీ కాపాడుకునేందుకు ముందుకెళ్తామని తెలిపారు. తెలంగాణ జేఏసీ కన్వీనర్ గోపాల్ రెడ్డి, మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు గడ్డం గంగులు, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి


నందిపేటలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు


ఆలూర్ తహసీల్దార్ నరేష్‌కు ..

కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ, హామీలను అమలు చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని జిల్లాలో తహసీల్దార్లకు సోమవారం బీజేపీ నాయకులు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. రైతులకు తక్షణమే రూ.2 లక్షల రుణమాఫీ, రూ.15 వేల రైతు భరోసా, రైతు కూలీలకు రూ.12,500, పండించిన పంటలకు రూ.500 బోనస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. – సాక్షి నెట్‌వర్క్


ముప్కాల్ తహసీల్దార్‌కు..


ఆర్మూర్ తహసీల్దార్ కార్యాలయంలో అధికారికి..

మాజీ ప్రజాప్రతినిధులకు సన్మానం

రుద్రూర్: రుద్రూర్ వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో విండో చైర్మన్ బి.సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మాజీ ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఇటీవల పదవి విరమణ చేసిన తాజీ మాజీ జెడ్పీటీసీ నరోజి గంగారాం, మాజీ సర్పంచ్ ఇందూర్ చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ సుజాత, వైస్ ఎంపీపీ నట్కరి సాయిలు, ఎంపీటీసీలను సన్మానించారు.

వర్షాల కోసం ప్రత్యేక పూజలు


పూజలు నిర్వహిస్తున్న తాడ్‌బిలోలి గ్రామస్తులు

రెంజల్(బోధన్): వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ తాడ్‌బిలోలిలో సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 24 గంటల పాటు ఆలయంలో సప్త నిర్వహించి మంగళవారం గ్రామంలో రోటీ పండగ, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ వెల్మల సుధాకర్ తెలిపారు. వీడీసీ ప్రతినిధులు సాయరెడ్డి, నర్సయ్య, లింగారెడ్డి, దత్తుపటేల్, లింగాల అబ్బన్న, రాజేశ్వర్, ఆష్టం శ్రీనివాస్, ప్రసాద్, జగన్‌రెడ్డి, సాకినిగారి రవి, సురేష్‌పటేల్, ప్రతాప్‌రెడ్డి, గంగాధర్‌బాబా, గంగాధర్, విజయ్, విఠల్, కార్కాన శ్రీను, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

భీమన్న దేవుడికి పూజలు

పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్‌లో సోమవారం ఆదివాసి నాయకపోడు సంఘం ఆధ్వర్యంలో భీమన్న దేవుడి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ భీమన్న దేవుడికి వరదపాశం సమర్పించారు. సంఘం గ్రామ అధ్యక్షుడు మూడ అశోక్, గౌరవ అధ్యక్షుడు మూడ గంగాధర్, ఉపాధ్యక్షుడు మేడారపు ముత్తెన్న, తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలి

నవీపేట: నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని జీపీ కార్మికులు సోమవారం మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ మేరకు ఎంపీడీవో నాగనాథ్‌కు వినతి పత్రం సమర్పించారు.

ఎడపల్లిలో..

ఎడపల్లి(బోధన్): ఆరు నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదంటూ సోమవారం ఎడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోకు ఎడపల్లి జీపీ కార్మికులు వినతిపత్రం అందజేశారు. వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నామని వెంటనే ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

పాఠశాల సమస్యలు పరిష్కరించాలని వినతి


ప్రజావాణిలో వినతి పత్రం అందిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ నేత ఖలీల్

బోధన్: పట్టణ కేంద్రంలోని గోశాల ఉర్దూ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం నిజామాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు బోధన్‌కు చెందిన ఆమ్ ఆద్మీ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ జునైద్ అహ్మద్ ఖలీల్ వినతి పత్రం అందించారు. పాఠశాలలో మరుగుదొడ్లు కూడా లేవని, తాగు నీటికి ఇబ్బందులు పడుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. స్కావెంజర్ లేకపోవడంతో పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా మారాయని తెలిపారు. చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

ఆర్మూర్ డివిజన్‌లో ఇదేమి లెక్క!

- రెండు గంటలు ఫోన్ పని చేయకపోతే లైన్‌ఇన్‌స్పెక్టర్ సస్పెండ్
- మరో లైన్‌మెన్ 45 రోజులు విధుల్లోకి రాకున్నా జీతం

నిజామాబాద్‌నాగారం: జిల్లా విద్యుత్‌శాఖలో ఏ చిన్న ఘటన అయినా చర్చనీయాంశంగా మారుతుంది. ఇటీవల ఆర్మూర్ డీఈపై ఒక పక్క ఏపీటీఎస్ పోలీసులు విచారణ చేస్తున్నారు. మరోపక్క డివిజన్‌లోని పెర్కిట్ సెక్షన్‌లో జరిగిన ఘటనలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. కేవలం రెండు గంటల పాటు ఫోన్ పని చేయకపోతే లైన్‌ఇన్‌స్పెక్టర్‌ను అధికారులు సస్పెండ్ చేశారు. కానీ 45రోజులు విధులకు రాకున్నా మరో లైన్‌మెన్‌కు మాత్రం ఫుల్ జీతం ఇచ్చారు. దీంతో అధికారులు తీరుపై అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. పెర్కిట్ సెక్షన్ పరిధిలో కరెంట్ సరఫరాలో అంతరాయం కలిగితే తన పైఅధికారులు ఫోన్లు చేస్తే లైన్ ఇన్‌స్పెక్టర్ స్పందించలేదు. దీంతో సెక్షన్ ఏఈ, ఏడీఈ సీరియస్‌గా స్పందించి డీఈ ద్వారా అతడిని మే 9న సస్పెండ్ చేయించారు. ఇదే సెక్షన్ ప్రాంతంలో లైన్‌మెన్ పాపయ్య 2023 ఆగస్టు 19న మెడికల్ గ్రౌండ్‌లో సెలవుల్లో వెళ్లి అక్టోబర్ 10న విధుల్లో చేరాడు. అయితే సుమారు 45 రోజులు జీతం ఇవ్వడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వీటిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి


మాట్లాడుతున్న ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్

కోటగిరి(రుద్రూర్): వర్షా కాలంలో వ్యాధులు రాకుండా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోటగిరి ఉమ్మడి మండల ఆరోగ విస్తరణ అధికారి గోవర్ధన్ సూచించారు. ఎత్తొండ హైస్కూల్‌లో సోమవారం విద్యార్థులకు కీటక జనిత వ్యాధులపై అవగాహన కల్పించారు. వారానికి ఒక సారి గోళ్లు కత్తిరించుకోవాలని సూచించారు.

పోతంగల్‌లో వనమహోత్సవం

పోతంగల్ పీహెచ్‌సీలో సోమవారం వన మహోత్సవంలో భాగంగా ఆరోగ్య సిబ్బంది మొక్కలు నాటారు. వైద్యులు కరణ్, రాధిక, హెచ్‌ఈవో గోవర్ధన్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నూతన చట్టాల అమలుపై అభిప్రాయ సేకరణ



ఖలీల్‌వాడి: నగరంలోని సీపీ కార్యాలయంలో సోమవారం హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక కమిటీ అధికారులు నూతన చట్టాల అమలుపై అభిప్రాయాలు సేకరించారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం నూతన నేర న్యాయ చట్టాలు (భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధీనియం) తీసుకువచ్చిన విషయం తెలిసిందే. చట్టాల అమలుతీరుపై అభిప్రాయ సేకరణకు ఒక కమిటీని ఏర్పాటు చేయగా హైదరాబాద్ డైరెక్టర్ రాజశేఖరన్ ఆధ్వర్యంలో అధికారులు నగరానికి విచ్చేశారు. సీపీ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో చర్చించి వారి సందేహాలను, అభిప్రాయాలను సీడీటీఐ హైదరాబాద్ డైరెక్టర్ రాజశేఖరన్, సీపీ కల్మేశ్వర్ తో కలిసి సేకరించారు. జిల్లా న్యాయ అధికారి సునీత కుంచాల, ఇతర జిల్లా న్యాయ అధికారులను కలిసి నూతన న్యాయ చట్టాల అమలు తీరుపై సమగ్రంగా చర్చించారు. పలు పోలీస్‌స్టేషన్లను పరిశీలించారు. అధికారులు కుర్ర శ్రీనివాస్, రాజేష్ కుమార్ ఝ, సూరేపల్లి శ్రీనివాస్, రాజా వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, బస్వారెడ్డి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన


మాట్లాడుతున్న హెల్త్ సూపర్‌వైజర్ రవి

రుద్రూర్: మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం హైస్కూల్, గాంధీ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. హెల్త్ సూపర్‌వైజర్ రవి మాట్లాడుతూ.. దోమల ద్వారా ఐదు రకాల వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తెలిపారు. ఈగల ద్వారా వ్యాప్తి చెందే నీళ్ల, జిగురు విరేచనాలు రాకుండా ఆహర పదార్థాలపై మూతలు పెట్టాలని, ఆరు బయట విక్రయించే వాటిని తినవద్దని సూచించారు. హెడ్ మాస్టర్లు అసదుద్దీన్, రత్నకుమారి, హెచ్‌ఈవో రాజేందర్, హెల్త్ సూపర్‌వైజర్ సుమతి, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఆరోగ్య సిబ్బంది

సులేమాన్‌నగర్ వెల్‌నెస్ సెంటర్‌లో సోమవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం పోతంగల్ ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ ఆధ్వర్యంలో ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించి సూచనలు చేశారు. ఏఎస్ఎం అనంత లక్ష్మీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

ఆర్మూర్‌టౌన్: పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పాఠశాల ప్రిన్సిపాల్ ముత్తు అన్నారు. ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం గ్రీన్ ఇండియా మిషన్‌లో భాగంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు మొక్కలు నాటారు. పాఠశాల ఉపాధ్యాయులు ప్రసన్న, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	డెస్పికబుల్ మీ-4 (తెలుగు) – 11.40, 2.00, 4.20, 6.40, 9.00
స్క్రీన్-2 –	కల్కి –2898ఏడీ (3డీ తెలుగు) – 10.45, 2.30, 6.15, 10.00
స్క్రీన్-3 –	కల్కి –2898ఏడీ (తెలుగు) – 10.00, 1.45, 5.30, 9.15
స్క్రీన్-4 –	కల్కి–2898ఏడీ (తెలుగు) – 11.30, 3.15, 7.00, 10.45

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
నిజామాబాద్ అర్బన్ & రూరల్ రాంనాథ్ : 7997958181
ఆర్మూర్ శివ : 9848956776
బాల్కొండ ప్రశాంత్ : 8919850800
బోధన్ కృష్ణ : 7997958178
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899